ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 15-7-2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 18 రోజుల పాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పరిశోధనలు చేసిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు ఈరోజు సురక్షితంగా భూమికి తిరిగి చేరుకున్నారు.

2. అంతరిక్ష రంగంలో భారత్ ఈనాడు తనదైన శాశ్వత స్థానం సంపాదించుకుందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.

3. విద్యార్థులు తమ మాతృభాషలో విద్యాభ్యాసంపై దృష్టి సారించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు.

4. ఉగ్రవాదం, తీవ్రవాదం, వేర్పాటు వాదంపై షాంఘై సహకార సంస్థ రాజీలేని వైఖరి అవలంబించాలని విదేశాంగ మంత్రి డాక్టర్ జై శంకర్ చెప్పారు.

5. రానున్న రెండు రోజుల్లో దేశంలో అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలియచేసింది.

**AXIOM-LANDING**

18 రోజుల పాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో గడిపిన భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా మరో ముగ్గురు వ్యోమగాములు ఈరోజు సురక్షితంగా భూమికి తిరిగి వచ్చారు ఆక్సిమం ఫోర్ మిషన్లో భాగంగా 18 రోజుల పాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాల్లో వారు చారిత్రాత్మకమైన సమయం గడిపి కాలిఫోర్నియాలోని శాండీయాగో తీరని సమీపంలో పసిఫిక్

మహాసముద్రంలో స్పేస్ ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌకలో కిందకు దిగారు. భూమి గురుత్వాకర్షణ శక్తికి తిరిగి అలవాటు పడేందుకు వారు ఇప్పుడు ఏడు రోజుల పాటు పునరావాస కార్యక్రమంలో పాల్గొంటారు. గత నెల 25వ తేదీన ఫాల్కన్ నైన్ రాకెట్ నలుగురు వ్యోమగాములను తీసుకొని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి బయలుదేరింది. అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించిన తొలి భారతీయుడైన గ్రూప్ కెప్టెన్ శుక్లా, వింగ్ కమాండర్ రాకేష్ శర్మ తర్వాత అంతరిక్షంలోకి ప్రయాణించిన రెండవ భారత వ్యోమగామిగా ఘనత సాధించారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో శుభాంశు శుక్లా భారత్ కి సంబంధించి ఏడు ప్రత్యేక సూక్ష్మ గురుత్వాకర్షణ ప్రయోగాలు నిర్వహించారు. భవిష్యత్తులో గ్రహాంతర ప్రయాణాల కోసం దీర్ఘకాలం పాటు అంతరిక్షంలో బస చేసేందుకు ఈ ప్రయోగాలు కీలకమైన వివరాలను పరిజ్ఞానాన్ని అందించనున్నాయి. ఆదివారం నా డు నాసా కి చెందిన ఎక్స్పెడిషన్ గ్రూప్ ఆక్సిమం ఫోర్ నౌకలో వెళ్లిన వ్యోమగాముల కోసం సంప్రదాయంగా ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ శుభాన్షు శుక్లా... తన అంతరిక్ష ప్రయాణం నిజంగా అద్భుతమైన అనుభవమని చెప్పారు. ఆకాశగంగా అని పేరు పెట్టిన ఈ మిషన్ యాక్సియం స్పేస్ సంస్థ అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రయత్నంతో జరిగింది.

NSD

**PREZ-SUBHANSHU**

గ్రూప్ కెప్టెన్ శుక్లా భూమి పైకి సురక్షితంగా చేరుకున్నందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. శుక్లా యాక్సియం మిషన్ ఫోర్ మిషన్ లో పోషించిన పాత్ర భారత అంతరిక్ష అన్వేషణలోనే కొత్త మైలురాయని, అంతర్జాతీయంగా శాస్త్ర, సాంకేతిక, విజ్ఞాన రంగాల్లో కొత్త సమన్వయం సహకారానికి సూచన అని రాష్ట్రపతి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ కూడా శుభాంశు శుక్లా అంతరిక్ష మిషన్లో సురక్షితంగా తిరిగి వచ్చినందుకు హర్షం ప్రకటిస్తూ జాతీయ యావత్తు ఆయనకు స్వాగతం పలుకుతోందని చెప్పారు. ఈ

అంతరిక్ష యాత్ర ద్వారా శుక్లా 100 కోట్ల భారతీయ కలలను సాకారం చేసే అవకాశం సాక్షాత్కరింపచేశారని ప్రధానమంత్రి అన్నారు. మనిషిని అంతరిక్షంలోకి తీసుకువెళ్లే గగన్ మిషన్ దిశగా ఇది మరొక ముందడుగని కూడా ప్రధానమంత్రి పేర్కొన్నారు.

NSD

## REV. JITENDRA-AXIOM 4:

భారత్ ఈనాడు అంతరిక్ష ప్రపంచంలో నిజంగా తనకంటూ ఒక శాశ్వత స్థానాన్ని సంపాదించుకుందని శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. ఇది భారత్ వైభవోపేతమైన చరిత్రలో మరొక కొత్త అధ్యాయమని, భవిష్యత్తు కోసం అత్యంత కీలకమైన ప్రయోగాలను సూక్ష్మ గురుత్వాకర్షణలో కొత్త ప్రయోగాలను మునుపెన్నడూ లేని విధంగా శుక్లా నిర్వహించారని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.

**సౌండ్ బైట్ ... డాక్టర్ జితేంద్ర సింగ్**

వ్యోమగాములందరూ కూడా వారం రోజుల పాటు క్వారంటైన్ లో ఉంటారని యాక్సియం నాసా స్పేస్ సెక్స్ సంస్థల ప్రతినిధులతో వేరు  వేరుగా చర్చించిన అనంతరం వారు తమ, తమ దేశాలకు తిరిగి వెళతారని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. ఆగస్టు 17 తేదీ నాటికి శుక్లా తిరిగి వచ్చే అవకాశం ఉందని చెప్పారు.

NSD

## EVE AXIOM- UTTAR PRADESH:

కెప్టెన్ శుక్లా కుటుంబం కూడా లక్నోలో ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆయన భూమికి పునరాగమనాన్ని తిలకించింది. శుభాంశు అభ్యసించిన స్కూల్లో అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి వారి తల్లిదండ్రులు శుభాంశు పునరాగామనాన్ని వీక్షించారు. తమకు కలిగిన ఆనందాన్ని మాటల్లో వివరించలేమని ఆయన తల్లి ఆశా శుక్లా, తండ్రి శంభో శుక్లా తెలియజేశారు.

**సౌండ్ బైట్ ... శుక్లా తల్లిదండ్రులు**

NSD

బ్రేక్

**EVE PREZ-ODISHA:**

విద్యార్థులు తమ మాతృ భాషలోనే విద్యాభ్యాసం చేయాలని రాష్ట్రపతి ద్రపది ముర్ము అన్నారు. దీని వల్ల మనసు సంపన్నమైన భారత సంస్కృతి పరిరక్షణ కాక ఒక పురాతనమైన సంప్రదాయం కూడా సజీవంగా ఉంటుందని రాష్ట్రపతి అన్నారు. మాతృభాషను ఎంచుకుంటే వారి ప్రతిభ కూడా విస్తృతమైన గుర్తింపు లభిస్తుందని రాష్ట్రపతి చెప్పారు. ఈరోజు భూనేశ్వర్ లో జరిగిన ఒక కార్యక్రమాల్లో రాష్ట్రపతి... ఆదికవి సరళదాస్ 60 జయంతి సందర్భంగా కటక్ లో ఈ సాయంత్రం ఈ కార్యక్రమం జరిగింది. 15వ శతాబ్దం ఒడియా కవి అయిన సరళాదాస్ ఒడిస్సా హిత్యానికి సంస్కృతికి ఎనలేని సేవ చేశారని, భారత భాషలను, సంస్కృతిని పెంపొందించవలసిన అవసరం జాతి అభివృద్ధిలో భాష పాత్ర గురించి మనం గుర్తించాలని రాష్ట్రపతి చెప్పారు. ఈ సందర్భంగా 2024 కళింగరత్న పురస్కారాన్ని కేంద్ర విద్యా మత్రి ధర్మేంద్ర ప్రధాన్కు రాష్ట్రపతి అందజేశారు.

NSD

**DAY INDIA-CLEAN ENERGY:**

మన దేశంలో పరిశుభ్ర ఇంధనానికి పరివర్తన కేవలం ఒక పర్యావరణ లక్ష్యమే కాదని ఒక జాతీయ ఉద్యమమని కేంద్ర నూతన పునర్వినియోగ ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద జోషి అన్నారు. IVCA పునర్వినియోగ ఇంధన శిఖరాగ్ర సదస్సులో మాట్లాడుతూ ఆయన... 500 గిగా వాట్ల సంప్రదాయేతర ఇంధన సామర్థ్యాన్ని 2030 నాటికి సాధించాలన్న బృహత్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రైవేటు పెట్టుబడి కూడా కీలకమని అన్నారు. పునర్వినియోగ ఇంధన ఉత్పత్తి నుంచి బ్యాటరీ నిల్వ వరకు, హరిత అనుకూల తయారీ వరకు భారత రికార్డ్ స్థాయిలో పెట్టుబడులు అందుకుంటుందని, పటిష్టమైన విధాన మద్దతు అందిస్తున్నామని కేంద్రమంత్రి చెప్పారు. రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, వంటి రాష్ట్రాల్లో పిఎం కుసుమ యోజన విజయవంతం కావడంతో మరో రాష్ట్ర మంత్రుల నుంచి విజ్ఞప్తి అందిందని కేంద్ర

ప్రభుత్వం త్వరలో పిఎం కుసుం యోజన రెండవ దశను ప్రారంభిస్తుందని ప్రహ్లాద జోషి తెలియజేశారు.

NSD

**HEALTH MINISTRY - STREET FOOD:**

సమోసాలు, జిలేబిలు, లడ్డు మొదలైన ఆహార ఉత్పత్తులపై హెచ్చరికలతో కూడిన లేబుల్స్ అంటించాలని తాము ఎటువంటి ఆదేశాలు జారీ చేయలేదని ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి వచ్చిన మీడియా కథనాలను మంత్రిత్వ శాఖ తిరస్కరించింది. ఈ కథనాలు తప్పుదోవ పట్టిస్తూ అసత్యమైన, నిరాధారమైన వివరాలను ప్రచారంలో పెట్టాయని అంటూ పనిచేసే ప్రదేశాల్ల మరింత ఆరోగ్యవంతమైన ఆహారాన్ని ఎంచుకునేందుకు సంబంధించిన సూచికను మాత్రం జారీ చేశామని చెప్పింది. వివిధ ఫాస్ట్ ఫుడ్ పదార్థాల వినియోగం వల్ల కొవ్వు, అధిక చక్కర వంటి దుష్ప్రభావాల గురించి అవగాహన పెంచేందుకు, ఊబకాయం మొదలైన సమస్యల నివారించేందుకు చేసే హెచ్చరికని ఆహార పదార్థాలపై ముఖ్యంగా వీధుల్లో అమ్మే ఆహార పదార్థాలపై వార్నింగ్ లేబుల్స్ అంటించే విషయమై మంత్రిత్వ శాఖ ఎటువంటి హెచ్చరికలు జారీ చేయలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

NSD

**JAISHANKAR-SCO:**

ఉగ్రవాదం తీవ్రవాదం వేర్పాటువాదం విషయంలో షాంఘై సహకార సంస్థ రాజీలేని ఒక వైఖరిని అనుసరించాలని విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్ పిలుపునిచ్చారు. ఈరోజు చైనాలోని టియన్ నగరంలో షాంకై విదేశాంగ మంత్రుల సమితి సమావేశానికి ఆయన హాజరయ్యారు. పెహల్గాం ఉగ్రవాద దాడి గురించి ప్రస్తావిస్తూ మంత్రి... జమ్మూ కాశ్మీర్ పర్యాటక ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేందుకు, మత సామరస్యాన్ని చెడగొట్టి విద్వేషాలు రేకెత్తించేందుకు ఈ దాడి జరిపారని చెప్పారు. యునైటెడ్ నేషన్స్ మండలి ఈ సంఘటనను ఖండించిందని గుర్తు చేశారు.

NSD

**NIMISHA-EXECUTION:**

యెమెన్ దేశంలో  భారతీయ నర్స్ నిమిషా ప్రియా మరణశిక్ష అమలును వాయిదా వేశారు. ప్రభుత్వం ఇటీవలి కాలంలో నిమిష ప్రియా కుటుంబానికి ఎదుటి పక్షంతో చర్చల కోసం మరింత సమయం ఇప్పించేందుకు అనేక ప్రయత్నాలు చేసింది. ఈ కేసు ప్రారంభమైన నాటి నుంచి ప్రభుత్వం అత్యంత సున్నితమైన ఈ అంశం పైన అనేక విధాల దౌత్య ప్రయత్నం చేస్తూ స్థానిక అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ నిమిష ప్రియా మరణశిక్ష అమలను వాయిదా వేయించారూ. 2017లో స్థానికుడు తలాల్ మెహది అనే తన మాజీ వ్యాపార భాగస్వామిని హత్య చేసినట్లుగా నిమిషా ప్రియాపై ఆరోపణలు రుజువయ్యాయి. అయితే మరల శిక్ష ప్రస్తుతం వాయిదా పడ్డప్పటికీ, మెహదీ కుటుంబం క్షమాభిక్ష ప్రసాదిస్తేనే ఆమె ప్రాణాన్ని కాపాడగలుగుతారని భారత అధికారులు చెప్పారు.

NSD

**DAY- IMD WEATHER:**

రానున్న రెండు రోజుల్లో దేశంలో అనేక చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈరోజు రాజస్థాన్, జమ్మూ కాశ్మీర్లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షం కురుస్తుందని, బీహార్, ఝార్ఖండ్, ఒడిశాలో రానున్న రెండు రోజుల్లో అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ రాష్ట్రాలకు ఆరెంజ్ కలర్ చేసినట్లు భారత వాతావరణ శాఖ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ కె జెనామని తెలియజేశారు.

NSD

**AXIOM-LANDING**

Indian astronaut Shubhanshu Shukla and three other crew members of Axiom-4 mission safely returned to Earth after their 18-day historic mission aboard the International Space Station. The SpaceX Dragon spacecraft splashed down in the Pacific Ocean off the coast of San Diego in California this afternoon.  The crew will now undergo a seven-day rehabilitation program to adjust to Earth's gravity.  Axiom-4 mission's space odyssey began on 25th of last month when the Falcon-9 rocket carrying the Dragon

space capsule blasted off from Florida towards the International Space Station. Group Captain Shukla is the first Indian to visit the International Space Station (ISS) and the second Indian astronaut after Wing Commander Rakesh Sharma, who went to space in 1984. During his stay aboard the ISS, Mr Shukla conducted seven India-specific microgravity experiments. These experiments are designed to generate critical data for future planetary missions and long-duration space habitation. On Sunday, NASA's Expedition Crew organised a traditional ceremony for the Axiom-4 crew. Speaking at the farewell ceremony, Mr Shukla described his space journey as truly incredible. This mission, dubbed Akash Ganga, is a collaborative effort between Axiom Space, US space agency NASA, and Indian Space Research Organization.

**PREZ-SUBHANSHU**

President Droupadi Murmu has welcomed Group Captain Shubhanshu Shukla as he came back on Earth after his space journey. In a social media post, the President said, Group Captain Shukla's role in piloting of Axiom Mission 4 to the International Space Station has created a new milestone for India’s space exploration as well as for international collaboration in science and technology. She also  congratulated everyone involved in the mission.

**PM-SHUBHANSHU:**

Prime Minister Narendra Modi has lauded the safereturn of astronaut Shubhanshu Shukla from a space mission. Mr. Modi said, he joins the nation in welcoming Group Captain Shubhanshu Shukla as he returns to earth from his historic mission to Space. He said, as India’s first astronaut to havevisited the International Space Station, he has inspired a billion dreams through his dedication, courage and pioneering spirit. He said, it marks anothermilestone towards the country's Human Space Flight Mission - Gaganyaan.

**REV. JITENDRA-AXIOM 4:**

Minister of Science and Technology, Dr Jitendra Singh, has congratulated Indian Air Force Group Captain Shubhanshu Shukla and the Axiom-4 mission team for their successful splashed down in the Pacific Ocean. In a social media post, Dr Singh said that India today has truly found an enduring space in the world of Space. He said, it is a moment of glory for

India as one of her illustrious sons returns from a successful voyage which conducted posterity, life-bearing experiments in microgravity, which has been never done before. Talking to Media, The Minister said that all the astronauts will be in Quarantine for the next one week. He said that they will have seaprate discussions with AXIOM-4, NASA and SPACE-X representatives and then they will be returning to thier home countries. Mr Singh added that as far as Shubanshu Shukla is concerned, it is speculated that he will be in the country on 17th August. S/B- JITENDRA SINGH( NSD AIR GROUP)

**EVE AXIOM- UTTAR PRADESH:**

In Lucknow, his family watched the live telecast of his return at his school and celebrated his successful journey. On Shubhanshu's historic return, his house in Lucknow was decorated with posters and lights. A special program was organized in his school, where Shubhanshu's family members were present along with teachers and students. The parents' got emotional seeing their son's safe return to earth. On the successful landing of the son, Shubhanshu's mother, Asha Shukla said that she cannot express the happiness of this moment in words. Byte… Shubhanshu Shukla's father, Shambhu Dayal Shukla said that this is an emotional moment. We express our gratitude to all those who blessed our son. Byte… IAF Group Captain Shubhanshu Shukla's sister, Shuchi Mishra said that this is a moment of great pride for the whole country. We are very excited. Chief minister Yogi Adityanath congratulated Group Captain Shubhanshu Shukla and his team on the success of the Axiom 4 mission. In a social media post CM Yogi said that Shubhanshu Shukla's achievement is a symbol of courage, dedication and determination towards science. Today every Indian, especially the people of Uttar Pradesh, is feeling proud.

**EVE PREZ-ODISHA:**

President Droupadi Murmu today said students should acquire education in the language of their mother-tongue. She said this will not only preserve our rich Indian culture but upkeep the deep-rooted tradition too. She said if students embrace their mother-tongue as a medium of education, it will improve their talents to a greater extent. President Murmu said it is the duty of everyone to preserve their mother-tongue and feel proud of the language. She, however, said one should learn as many languages as one

can to broaden their wisdom. Speaking at the 600th birth anniversary of Adikabi Sarala Das, a great Odia poet and scholar in the 15th century, at Cuttack in Odisha this evening, the President highlighted Sarala Das's contribution to Odia literature and culture and drew parallels between his work and the importance of promoting Indian languages and heritage in the pursuit of national development. On the occasion, she conferred the Kalinga Ratna-2024 award to Union Education Minister Dharmendra Pradhan.

**DAY INDIA-CLEAN ENERGY**

Union Minister of New & Renewable Energy Pralhad Joshi has reaffirmed that India's clean energy transformation is not just an environmental objective it is a national mission. Speaking at the IVCA Renewable Energy Summit 2025 at IIT Bombay, he highlighted that private investment is vital to achieving India's ambitious target of 500 GW non-fossil fuel capacity by 2030. From renewable energy generation and battery storage to green manufacturing, India is witnessing record capital inflows and strong policy support.

Union Minister announced that, following the success of the PM-KUSUM Yojana in states like Rajasthan, Gujarat, and Madhya Pradesh and in response to requests from 20 state ministers, the central government will soon launch PM-KUSUM Yojana 2. He credited the growing interest of investors in renewable sectors like solar and wind for this next phase.

India's clean energy sector is gaining unprecedented momentum. The country has achieved a major milestone-reaching 50 per cent of its installed electricity capacity from non-fossil fuel sources, five years ahead of the 2030 target. This positions India among the top three nations globally in renewable energy capacity addition.

Mr Joshi said, Prime Minister Narendra Modi's leadership continues to drive Bharat's green transformation - paving the path towards a self-reliant and sustainable future. This achievement reflects the success of visionary policy design, bold implementation, and the country's deep commitment to equity and climate responsibility. The minister emphasized that India's energy transition reflects the success of bold policies, effective implementation, and a deep commitment to climate equity and responsibility. Flagship initiatives like PM-KUSUM, PM Surya Ghar: Muft Bijli Yojana, solar park

development, and the National Wind-Solar Hybrid Policy have laid the groundwork for this transformation.

**HEALTH MINISTRY - STREET FOOD:**

Health Ministry has rejected the media reports which claimed that the Ministry has directed to issue warning labels on food products such as samosa, jalebi and laddoo. In a statement, the Ministry said, these media reports are misleading, incorrect, and baseless. It said, the Ministry had separately issued an advisory which is an initiative towards making healthier choices at work places. It advises about display of Boards in various workplaces such as lobbies, canteens, cafeterias, meeting rooms to raise awareness on harmful consumption of hidden fats and excess sugar in various food items. These Boards are meant to serve as daily reminders on fighting obesity, the burden of which is sharply rising in the country. It said, the Health Ministry Advisory does not direct Warning Labels on food products sold by vendors, and has not been selective towards Indian snacks. It does not target India's rich street food culture.

**JAISHANKAR-SCO**

External Affairs Minister Dr S Jaishankar has emphasized that Shanghai Cooperation Organization (SCO) should take an uncompromising position on the issues of terrorism, separatism and extremism. Dr. Jaishankar today participated in the SCO Council of Foreign Ministers meeting this evening in Tianjin, China. Referring to the terrorist attack in Pahalgam, the Minister said, it was deliberately conducted to undermine the tourism economy of Jammu and Kashmir, with the intention of sowing religious divide. He said, the United Nations Security Council condemned the incident and underlined the need to hold perpetrators, organizers, financiers and sponsors of this reprehensible act of terrorism accountable.

Highlighting the current disorder in the international system, Dr. Jaishankar said, economic instability is on the rise. He said, India has taken several initiatives in the SCO in domains ranging from startup and innovation to traditional medicine and digital public infrastructure. He stressed that deepening collaboration within the SCO requires more trade, investment and exchanges. He pointed out the lack of assured transit within the SCO space, undermining the seriousness of advocating cooperation in economic areas. He also stressed on promotion of the International North South Transport Corridor (INSTC).

**NIMISHA-EXECUTION**

The execution of Indian nurse Nimishapriya, which was initially scheduled for tomorrow in Yemen, has been postponed. According to the official sources, the government has made concerted efforts in recent days to seek more time for the family of Nimishapriya to reach a mutually agreeable solution with the other party. Since the beginning of the case, the government has rendered all possible assistance in the matter. Despite the sensitivities involved, Indian officials have been in regular touch with the local jail authorities and the prosecutor's office, leading to securing this postponement.

**DAY- IMD WEATHER**

The India Meteorological Department IMD has forecast very heavy to extremely heavy rainfall at isolated places of Rajasthan and Jammu and Kashmir today. According to IMD, Bihar, Jharkhand and Odisha will also experience heavy rainfall over the next two days. Speaking exclusively to Akashvani News, Senior IMD Scientist Dr. RK Jenamani said that orange color warning has already been issued in these states. He added that Madhya Maharashtra, Konkan, Goa, Kerala and Coastal Karnataka will also witness heavy rainfall in coming days.

S/B- RK JENAMANI ( GNR MAIL)